# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 465 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,మంగళవారం.16.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## మున్సిపల్, పంచాయతీ, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం సమీక్ష



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

వీధిదీపాల నిర్వహణ కోసం.. పెద్ద కంపెనీల నుంచి టెండర్లు పిలవాలని ఆదేశం సోలార్ విద్యుత్ వినియోగంపై పరిశీలించాలని సూచన రాష్ట్రంలోని వీధిదీపాలను సీసీసీకి అనుసంధానం చేయాలి ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సీఎం సూచన గ్రామాల్లో పంచాయతీలకే వీధిదీపాల నిర్వహణ బాధ్యతలు ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ చేయాలి ప్రతి పోల్ సర్వే చేయించాలని సీఎం రేవంత్ ఆదేశం

## ఈరోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ప్రసంగం ముఖ్యాంశాలు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

పీఎం ప్రమాణ్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే సబ్సిడీని రైతులకే ఇచ్చేద్దామని చంద్రబాబు సూచించారు. ఏపీలో యూరియా కొరత లేదు... అవసరమైతే డోర్ డెలివరీ చేద్దాం. నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలి. అర్బన్ నియోజకవర్గాలను మినహాయించి 157 నియోజకవర్గాల్లో యానిమల్ హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలి.గోశాలల నిర్మాణంతో పశుసంపద రాష్ట్రానికి రిటన్ గిఫ్ట్ ఇస్తోంది.జీఎస్డీపీ వృద్ధిలో లైవ్ స్టాక్ పాత్ర కీలకంగా ఉంది. పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుంది.దాణా ఉత్పత్తిని డ్వాక్రా గ్రూపులకు అనుసంధానం చేస్తే వారికి మంచి ఆదాయం వచ్చేలా చేయగలం.అర్బన్ ఏరియాలో రెండు సెంట్లు, రూరల్ ప్రాంతంలో మూడు సెంట్లు ఇవ్వాలి.అర్బన్ ప్రాంతాల్లో భూ లభ్యత లేకుంటే గ్రూప్ హౌసింగ్ విధానాన్ని అవలంభించాలి.సెంట్ పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపకపోతే... ఆ భూమిని పరిశ్రమలకు కేటాయించాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు.సెంట్ పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపని లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త ఉచిత ఇళ్ల పట్టాల పథకంలో చోటు కల్పించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఏపీలో 5 లక్షల ఎకరాల్లో ఆక్వా కల్చర్ ఉంది. రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయం. రాయితీ విద్యుత్ అందించేందుకు జోన్, నాన్ జోన్ కింద విభజించారు. నెల రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి రూ. 1.50కు యూనిట్ విద్యుత్ అందివ్వాలి. ఆక్వా ఉత్పత్తులకు ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ కంపల్సరీ. ఆక్వా కల్చర్‌ను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటాం. పౌల్ట్రీ వేస్ట్ ఇష్టానుసారంగా పడేయకుండా చూసుకోవాలి. వ్యవసాయం చాలా ముఖ్యం. వ్యవసాయంలో 35శాతం గ్రోత్ రేట్ ఉంది సమస్యలను ఇప్పుడు మ్యానేజ్ చేయలేకపోతున్నారు. యూరియా వచ్చినప్పుడు దాన్ని ప్రాపర్‌గా ప్లాన్ చేసి పంపిణీ చేస్తే అది సమస్యనే కాదు. ఏ రైతుకు ఎంత ఇవ్వాలో అంత ఇవ్వాలి... నేను ఇచ్చిన ఐడియా అనుగుణంగా యూరియాపై ప్రయత్నించాలి. సర్వీస్ సెక్టార్‌ను కూడా బాగా మేనేజ్ చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రాథమిక, పరిశ్రమలు, సేవల రంగాలపైనా సీఎం చంద్రబాబు సమీక్షించారు.జీఎస్డీపీ పెంపునకు ఆయా రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు.ప్రజారోగ్యం దృష్ట్యా పంటల్లో యూరియా వినియోగం తగ్గిస్తే మంచిదని సూచించారు.యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రోత్సహాకాలు ప్రకటించారు.విధి విధానాలను త్వరలో ప్రకటిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. మైక్రో ఇరిగేషన్‌పై 30 ఏళ్లకు ముందు దివంగత మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయికు రిపోర్టు ఇచ్చానని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. దీంతో 90 శాతం మైక్రో ఇరిగేషన్ మనకు ఇచ్చారు. కాఫీ పంటలో పెప్పర్ కూడా అంతర పంటగా వేయించాం. కాఫీ కన్నా పెప్పర్ ఆదాయం ఎక్కువ ఉంది. ఉల్లిపాయల విషయంలో వైసీపీ ఎన్నో డ్రామాలు ఆడుతోంది.

## ఖమ్మంలో ఘనంగా ఇంజనీర్స్ డే ఇంజనీర్స్ డే

### శుభాకాంక్షలు తెలియజేసిన ఇంజనీర్స్






**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం టౌన్// ఇంజనీర్స్ ఆధ్వర్యంలో ఈరోజు ఎన్ఎస్పి క్యాంపులో విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలవేసి ఇంజనీర్స్ ఆఫీసులో సమావేశం అయినా అనంతరం పక్కలు మాట్లాడి వారు ఇంజనీర్స్ యొక్క భవిష్యత్తు మరియు వారి యొక్క ఉద్యోగ బాధ్యతలు మరియు సంఘానికి ఏ విధంగా నిర్మాణం చేసుకోవాలనేది పలువురు వక్తలు మాట్లాడడం జరిగింది ఈరోజు ఖమ్మం ఎన్ఎస్పి క్యాంపు లోని ఇంజనీర్స్ భవన్ సమీపంలోని భారతరత్న గుండం విశ్వేశ్వరయ్య విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించి పూలమాలలతో నివాళులు సమర్పించడం అయినది,తదుపరి ఇంచార్జ్ భవన్ నందు ఇంజనీర్స్ భవనందు ఇంజనీర్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే సందర్భంగా విశ్వేశ్వరయ్య నిస్మరించుకుంటూ వారి ఆశయాలకు ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా ఇంజనీర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది ఇంజనీర్స్ ఆధ్వర్యంలో ఈరోజు ఎన్ఎస్పి క్యాంపులో విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలవేసి ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసినారు అనంతరం క్యాంప్ లో ఉన్న ఆఫీసులో సమావేశం అయినా ఇంజనీర్స్ ఇంజనీర్ల భవిష్యత్ కార్యాచరణ ఇంజనీర్ భవన్ నిర్మాణం మరియు ఇంజనీర్ ఫోరం ఏర్పాటుకు పలు సమస్యలపై సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం పక్కలు మాట్లాడి వారు ఇంజనీర్స్ యొక్క భవిష్యత్తు మరియు వారి యొక్క ఉద్యోగ బాధ్యతలు మరియు సంఘానికి ఏ విధంగా నిర్మాణం చేసుకోవాలనేది పలువురు వక్తలు మాట్లాడడం జరిగింది వక్తలు మాట్లాడుతూ ఈ సందర్భంగా పలువక్కలు మాట్లాడుతూ అన్ని డిపార్ట్మెంట్లలో ని డిపార్ట్మెంట్లో ఇంజనీర్స్ మరియు విశ్రాంతి ఇంజనీర్స్ తో జిల్లా స్థాయిలో ఒక ఇంజనీర్స్ పూర్వం ఏర్పాటు చేసుకొని కాలనీ నిర్ణయించడం జరిగింది ఇంజనీర్స్ ఫోరం బలపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తీసుకుంటామని అవసరమైన సమావేశాలను ఏర్పాటు చేసుకొని త్వరలో ఇంజనీర్స్ భవనం నిర్మాణం కోసం కూడా ఒక కార్యచరణ చేస్తామని దీనికి ప్రతి ఒక్క ఇంజనీరు సహకరించాలని కోరినారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరు కూడా హర్షం వ్యక్తం చేసినారు త్వరలో జిల్లా కార్యవర్గాన్ని కూడా ప్రకటిస్తామని వారి సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఇంజనీర్ బుగ్గపెట్టి వెంకటేశ్వరరావు ఎస్ శ్రీనివాస్ రెడ్డి ఎండి యాకూబ్ జి వెంకటరెడ్డి వెంకటేశ్వర్లు వై యుగంధర్ ఎన్ సత్యంబాబు ఎస్ నరసింహారావు పి మధుసూదన్ రావు లక్ష్మీనారాయణ శ్యాం ప్రసాద్ ఎల్ మధుసూదన్ రావు వై రమేష్ మరియు తదితరులు

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిరాధార ఆరోపణలు చేశాడని బండి సంజయ్ పై 10 కోట్ల పరువు నష్టం దావా వేసిన కేటీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

సిటీ సివిల్ కోర్టులో 10 కోట్ల దావా పిటిషన్ వేసిన కేటీఆర్ 2025 ఆగస్టు 11న లీగల్ నోటీసు పంపినప్పటికీ, బేషరతుగా క్షమాపణ చెప్పడానికి నిరాకరించిన బండి సంజయ్.. దీంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించిన కేటీఆర్ బండి సంజయ్ నుండి బేషరతుగా, బహిరంగ క్షమాపణ చెప్పాలని.. తదుపరి పరువు నష్టం కలిగించే కంటెంట్‌ను ప్రచురించకుండా లేదా ప్రసారం చేయకుండా నిందితులను నిరోధించే ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, మీడియా పోర్టల్‌ల నుండి పరువు నష్టం కలిగించే కథనాలు, వీడియోలు, పోస్టులను తక్షణమే తొలగించాలని డిమాండ్.










## శభాష్ ఛాంప్ మనవడు దేవాన్ష్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**


దేవాన్ష్‌కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు 2025 ప్రదానం లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ హాల్‌లో పురస్కారం అందజేత అత్యంత వేగంగా 175 చెక్‌మేట్ పజిల్స్ సాల్వ్ చేసి రికార్డు దేవాన్ష్ సాధించిన విజయంపై సీఎం చంద్రబాబు హర్షం ఇది పట్టుదల, గురువుల మార్గదర్శకత్వంతో సాధ్యమైందని ప్రశంస

## కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించిన అంగన్వాడీ టీచర్లు



**కొడంగల్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు.. ప్రీ ప్రైమరీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ అంగన్వాడీ టీచర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు.

# మక్తల్ మండలంలోని 314 ప్రభుత్వ పాఠశాలలకు చదరంగం బోర్డుల పంపిణీ

## పాలమూరు ఎన్నారై ఫోరం చేపట్టిన సేవా కార్యక్రమాలకు మంత్రి అభినందనలు



నివాస్. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. చదరంగం విద్యార్థుల మేధస్సు పెంపొందించడంలో కీలకం మంత్రి వాకిటి శ్రీహరి మక్తల్ మండలంలోని 314 చెస్ బోర్డులను అన్ని ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ - యువజన శాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి పాలమూరు ఎన్నారై ఫోరం చెస్ నెట్వర్క్ టీం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

విద్యార్థుల మేధస్సు, ఆలోచనా శక్తి పెంపొందించడానికి చదరంగం ఆట ఎంతో ఉపయుక్తం. పాలమూరు ఎన్నారై ఫోరం మంచి కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం చదువుతో పాటు క్రీడా రంగానికి పెద్దపీట వేస్తోంది. ఇలాంటి మరిన్ని సత్కార్యాలు మునుముందు జరగాలని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు. చదరంగం బోర్డులను సమకూర్చిన బద్రీనాథ్ చల్ల ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు ఎన్నారై ఫోరం కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ రవి, నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, మండల విద్యాధికారి అనిల్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు నాగేంద్రయ్య, నారాయణపేట ఫార్మర్ శ్యామ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల సమస్యలను క్యాబినెట్‌లో చర్చిస్తానని మంత్రి హామీ



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. మంత్రి ఇంటి ముట్టడికి వచ్చిన అంగన్వాడీ టీచర్లను సాదరంగా ఆహ్వానించిన వాకిటి శ్రీహరి సమస్యలపై 15 అంశాల వినతి పత్రాన్ని మంత్రికి అందజేసిన అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ ఉద్యోగుల ఆర్థిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని మంత్రి భరోసా

మక్తల్:


ప్రచారం కోసం మంత్రుల ఇళ్లను ముట్టడించడం ద్వారా ఒరిగేదేమీ లేదని, సమస్యల పరిష్కారం కోసం కూర్చొని చర్చిద్దాం అని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

సోమవారం మక్తల్‌లో అంగన్వాడీ టీచర్లు, సీఐటియు నాయకులు మంత్రి వాకిటి శ్రీహరి ఇంటి వద్ద ముట్టడికి వచ్చిన సందర్భంగా, వారిని గౌరవంగా తన నివాసం ప్రాంగణంలోకి ఆహ్వానించి కూర్చొని సమస్యలను విన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

1975లో అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించిన తరువాత, సమాజానికి, ముఖ్యంగా గ్రామీణ బాలల ఆరోగ్యానికి, విద్యకు అవి ఎంతగానో తోడ్పడుతున్నాయని గుర్తుచేశారు. అంగన్వాడీ టీచర్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు, ఆసరా పెన్షన్లు, గృహాలకు ఉచిత కరెంట్, సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. అయితే, ప్రస్తుతం టీచర్లు ఉంచిన అన్ని సమస్యలను త్వరలో జరిగే క్యాబినెట్ సమావేశంలో చర్చించి అమలు దిశగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా అధ్యక్షుడు వెంకటరామరెడ్డి, ప్రాజెక్ట్ నాయకులు, మండల అధ్యక్షులు కలిసి 15 అంశాల వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. మంత్రి వాకిటి శ్రీహరి వినతి పత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి, సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి ఉన్నామని, టీచర్ల న్యాయమైన డిమాండ్లు సాధించడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై కారు బోల్తా పడి ఇన్ఫోసిస్ ఉద్యోగిని మృతి



రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15

అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద ఓఆర్ఆర్‌పై పల్టీలు కొట్టిన కారు ప్రమాదంలో ఇన్ఫోసిస్ టెక్కీ సౌమ్య రెడ్డి అక్కడికక్కడే మృతి.. మరో ఏడుగురికి గాయాలు కారులో సరళ మైసమ్మ ఆలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం మృతురాలు సౌమ్య రెడ్డి స్వస్థలం సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం వావిలాలగా గుర్తింపు

# భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని, పేదల కోసం నిరంతరం కష్టపడే ఒక ఉద్యమమని మేడ్చల్ రూరల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుద్ధవరం లక్ష్మీ వేణుగోపాల్ అన్నారు....



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని, పేదల కోసం నిరంతరం కష్టపడే ఒక ఉద్యమమని మేడ్చల్ రూరల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుద్ధవరం లక్ష్మీ వేణుగోపాల్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో సోమవారం మున్సిపల్ అధ్యక్షుడు తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన 'సేవా పక్వాడ' మండల కార్యశాల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లక్ష్మీ వేణుగోపాల్ మాట్లాడుతూ, 'సేవే మాకు శక్తి, సేవే మాకు మార్గం' అని ఉద్ఘాటించారు. దేశ భవిష్యత్తు బీజేపీతోనే సాధ్యమని, ప్రతి గల్లీలో, ప్రతి ఇంటిలో కమలం జెండాను ఎగురవేయడమే తమ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గాలి సంపత్ యాదవ్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుజాత నాయక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కుత్రోజు శేఖర్ చారి, మాజీ అధ్యక్షులు సామల భరత్ రెడ్డి, ఉపాధ్యక్షులు కె.పి.డి అరుణ్ కుమార్, బిళ్ళకంటి ధర్మేందర్, ప్రధాన కార్యదర్శి ఠాకూర్ బలరాం సింగ్, కార్యదర్శి సురేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రశాంతి, పద్మావతి, సువర్ణ గౌడ్, సురేష్, సాయి కృష్ణ, రాజేందర్ కుమార్, కృష్ణ కిషోర్, ఎక్స్ సర్వీస్మెన్ రామేశ్వర ప్రసాద్, చిరంజీవి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు హరిప్రసాద్, చక్రపాణి, బాలయ్య, హితేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి: జిల్లా అధ్యక్షులు పూనెం నరసయ్య





నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక పి.ఆర్.టి.యు-టి.ఎస్ కార్యాలయంలో జిల్లా కమిటీ అత్యవసర సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా అధ్యక్షులు పూనెం నరసయ్య మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న జిపిఎఫ్, మెడికల్, సరెండర్ లీవ్స్ తదితర పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత నెలలో పదోన్నతులు కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మిగిలిపోయిన ఖాళీలను వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, జిల్లాలో వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియలో భాగంగా ఖాళీగా ఉన్న స్థానాలలో ఉపాధ్యాయులను వెంటనే సర్దుబాటు చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. గురుకులాలు మరియు ఆశ్రమ పాఠశాలల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన పులగం దామోదర్ రెడ్డి, సుంకరి బిక్షం గౌడ్‌లను అభినందిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షురాలు కళావతి లక్‌పతి, కార్తికేయ రామస్వామి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడమే సెమినార్ల లక్ష్యం: ఏసిఎంఓ నాగరాజశేఖర్





నివాస్ న్యూస్ కొత్తగూడెం

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడం సైన్స్ సెమినార్ల ప్రధాన లక్ష్యమని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ అన్నారు. జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, "సైన్స్ సెమినార్ల ద్వారా విద్యార్థులు పరిశోధనాపరమైన ఆలోచనలను పెంపొందించుకొని, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి మార్గం సుగమం అవుతుంది" అని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి సెమినార్‌లో పాల్గొంటారు. రాష్ట్ర స్థాయిలో విజేతలు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకునే అవకాశం పొందుతారు. ప్రథమ స్థానం: బి. లాస్యశ్రీ (ఇల్లందు గురుకులం. రాష్ట్ర స్థాయికి ఎంపిక). ద్వితీయ స్థానం: వేదవ్యాస (జెడ్పీ హెచ్ ఎస్, కొమ్ముగూడెం), ప్రోత్సాహ బహుమతులు: కళ్యాణ రమణి, పూజిత. ఈసారి సెమినార్ అంశం "క్వాంటమ్ ఏజ్ బిగిన్స్: పోటెటిల్స్ అండ్ ఛాలెంజెస్" జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జి. అనురాధ, ఎస్. యశోద న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

# జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు.






నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 14న మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఉమ్మడి మహబూబ్నగర్ నారాయణపేట, వనపర్తి, మహబూబ్నగర్. జిల్లాస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ బాల బాలికల పోటీలలో నారాయణపేట జిల్లా బాలికలు ప్రథమ స్థానం, మహబూబ్నగర్ పిల్లలమర్రి సోషల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ మహిళా కళాశాల మహిళ విద్యార్థినులు ద్వితీయ స్థానం పొంది, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి బి.రూప చేతుల మీదుగా మెమొంటోలను, ప్రశంసా పత్రాలను అందజేసినట్లు బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన నారాయణపేట జిల్లా బాలికలు:- జి. దివ్య, ఆర్. కళ్యాణి, హెచ్. రాణి, టి. లక్ష్మీదేవి, వి.దీపిక, ఎం. ప్రవీణ, విద్యా శ్రీ, కౌసల్య ,నీరజ, నవనీత ,అమృత, కీర్తన,లక్ష్మి ప్రియ. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన మహబూబ్నగర్ జట్టు బాలికలు:-బి. శ్రీజ ,సి.రాధమ్మ ,కీర్తి కుమారి, సువర్ణ ,డి. లక్ష్మీ ,ఎస్ .నందిని, ఎం. నర్మదా, టి. అనూష, ఏ. స్రవంతి, కే. అంబిక, ఎం. వైశాలి, అక్షయ, శిరీష. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన నారాయణపేట జిల్లా జట్టు బాలురు:-జై దీప్, చరణ్, శివకుమార్, నాగరాజ్, ప్రశాంత్, సంతోష్ ,అభిషేక్, రాహుల్ ,బద్రీ నాథ్, మల్లేష్, విశ్వతేజ ,సాయి శేఖర్, రాహుల్ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు, వీరందరూ ఈనెల 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం మాట్లాడుతూ రాసస్థాయి క్రీడలకు ఎంపికైన 36 మంది బాలబాలికలను అభినందిస్తూ, మీరందరూ రాష్ట్రస్థాయిలో రాణించి ,జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావాలని, క్రీడల వలన ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రీడాకారులు చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలని, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, ఈ క్రీడలను 10 వేల రూపాయలు సొంత ఖర్చులతో నిర్వహించినట్లు ఆయన తెలిపారు,

ఈ కార్యక్రమంలో అన్నదాత తెలంగాణ ఉద్యమకారుడు రుద్ర సముద్రం రామలింగం, జిల్లా కార్యదర్శి రమేష్, పీడీలు బి. రూప, రేణుక, లావణ్య, నవీన్ కుమార్, 150 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలను పట్టించుకోని ఇందిరమ్మ రాజ్యం.

వసతి గృహాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి,
ఔట్ సోర్స్ కాంటాక్ట్ ఉద్యోగుల జీతాలను వెంటనే విడుదల చేయాలి .
వేలకోట్లు అభివృద్ధి పనులకు విడుదల చేస్తున్న ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలపై దృష్టి పెట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం
వసతి గృహాలపై ప్రభుత్వానిది చవతి తల్లి ప్రేమ ఎస్సీ ఎస్టీ బీసీ
వసతి గృహాల పెండింగ్ బిల్లులను ,డైట్ బిల్లులను ,విడుదల చేయాలి .
అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది,





నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖమ్మం// తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యం ఈరోజు కలెక్టరేట్లో వసతి గృహాల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది గిరిజన వసతి గృహాల్లో పనిచేస్తున్న ఔట్సోర్స్ ,కాంట్రాక్ట్ ఉద్యోగులకు మరియు ఇతర సిబ్బందికి సుమారుగా 7 ,8 నెలల నుండి జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతూ ఉద్యోగాలు చేస్తున్న ఔట్సోర్స్ ,కాంటాక్ ఉద్యోగుల జీతాలను వెంటనే విడుదల చేసి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని ,అదేవిధంగా వసతి గృహాల్లో సిబ్బంది రాకపోవడం వల్ల విద్యార్థులకు సమయానికి భోజనాలు అందక ఇబ్బందుల పాలవుతున్న విద్యార్థుల గురించి ఆలోచించి ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి సిబ్బంది జీతాలను విడుదల చేసి వారి కుటుంబాలను మరియు విద్యార్థుల భవిష్యత్తుకు భంగం బాటిలకుండా .వారి జీతాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి సంక్షేమ వసతి గృహాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది.

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేవలం ఒక పథకం కాదని, అది వారి హక్కు అని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేవలం ఒక పథకం కాదని, అది వారి హక్కు అని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీ 14వ వార్డులోని ఇందిరా ప్రియదర్శిని కాలనీలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు బరిగే లక్ష్మీ రాజుకు ఇంటి నిర్మాణం ప్రారంభం కావడంతో సోమవారం స్లాబ్ వేడుకను నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకుడు చిన్నంరాజు సతీష్ గౌడ్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని, ప్రతి పేద కుటుంబానికి ఇల్లు దక్కే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దాసోహం నర్సింగ్ రావు, కాలనీ అధ్యక్షుడు సంజీవ గౌడ్, సంగీతతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు. తమకు ఇల్లు దక్కడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ ఉన్న చోట పేదల భవిష్యత్తు సురక్షితమని కొనియాడారు....

## ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి అదనపు కలెక్టరు (113) దరఖాస్తులు స్వీకరించారు.





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి అదనపు కలెక్టరు (113) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలివేర్ అనిల్



**కురవి సెప్టెంబర్ 15(నివాస్ న్యూస్):**

పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నా అంటే నేనున్నాననే అభయమిచ్చే నాయకుడు ప్రజలు అందరూ మెచ్చిన ప్రజా సేవకుడు డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి జీవం పోసి ఎందరో పేద ప్రజల మనసు గెలుచుకున్న మహానేత మన డోర్నకల్ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ సభ్యులు మాలోత్ నెహ్రు నాయక్ ను ఈరోజు హైదరాబాదు నిజాంపేటలోని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు సిలువేర్ అనిల్ డోర్నకల్ టౌన్ యువజన కాంగ్రెస్ నాయకులు అసిక్ ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ నవీన్ తరుణ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ప్రెజెంటేషన్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో 10.50 శాతం వృద్ధి సాధించాం. ఇది ఆలిండియా వృద్ధి రేటు 8.8 శాతం కంటే ఎక్కువ. వ్యవసాయ రంగం రూ.81,496 కోట్లతో 9.6 శాతం, పరిశ్రమల రంగం రూ.92,843 కోట్లతో 11.91 శాతం, సేవల రంగం రూ.1,57,321 కోట్లతో 10.70 శాతం వృద్ధి రేటు నమోదు అయింది.

## పాల్వంచ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుకు ఘన సన్మానం

### మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర: ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి







**నివాస్ న్యూస్ పాల్వంచ**

మెరుగైన సమాజ నిర్మాణం జరగడానికి,శాస్త్రసాంకేతిక రంగాలన్నిటిలో ముందడుగు పడాలంటే ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యమవుతుందని పాల్వంచ మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి అన్నారు.పాల్వంచ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 21 మంది ఉపాధ్యాయులను సోమవారం పాల్వంచ, జెడ్పీ హెచ్ ఎస్ బొల్లోరి గూడెం నందు శాలువా కప్పి, మోమెంటోలు అందజేసి ఘనంగా సన్మానం చేశారు.సమాజంలో ఉన్న వృత్తులన్నిటికన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదనీ వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎ. శ్రీరామమూర్తి, డి సి ఇ బి ఇంచార్జీ మాధవరావు,కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు ప్రకాశ్‌రావు, పద్మలత,కుమారి,మంగమ్మ, ఉపదేశ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న బి.శ్రీనివాసరావు






**నివాస్ న్యూస్ పాల్వంచ**

పాల్వంచ మండల స్థాయి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, ఎంఇఓ శ్రీరామ్ మూర్తి శాలవ కప్పి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో ఎంపీపీఎస్ నాగారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి మరియు ఎంఇఓ శ్రీరామ్ మూర్తి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల సిబ్బంది ఆయనకు అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులను దగా చేస్తున్న ప్రభుత్వాలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

అబ్రహం రైతుల యూరియా కొరత తీర్చకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను దగా చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సిపిఐ అమరచింత మండల కార్యదర్శి అబ్రహం విమర్శించారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేసి ఎమ్మార్వో రవికుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అబ్రహం మాట్లాడుతూ.. రాష్ట్రానికి కేటాయించిన యూరియా కోటా సరఫరా లో కేంద్రం విఫలమైందన్నారు. యూరియా కొరతకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక్క యూరియా బస్తా కోసంతెల్లవారుజామున 4 నుంచి రాత్రి వరకు గంటల తరబడి పడిగాపులు పడాల్సి వస్తుందన్నారు. పెద్ద రైతులకు 30 నుంచి 40 బస్తాలు యూరియా ఇస్తున్నారని, చిన్న సన్న కారు రైతులు యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాలలో యూరియా కొరత తీవ్రంగా ఉందని డీలర్లకు యూరియా కేటాయిస్తే ఇబ్బందులు తొలుగుతాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియాను రైతులకు సరిపడా సరఫరా చేయకుంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గీత, శ్యాంసుందర్, కుతుబ్, నరసింహులు, ఆంజనేయులు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం, సఖినేటిపల్లి రేవు పరిశీలన

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నరసాపురం : నరసాపురం – సఖినేటిపల్లి రేవును సోమవారం ఎంపిడిఒ వీరభద్రరావు తనిఖీ చేశారు. పంటు నిర్వహణ, ఫిట్నెస్ పత్రాలు, డ్రైవర్ లైసెన్స్, లైఫ్ జాకెట్ల సంఖ్య, టిక్కెట్ల విక్రయాల పుస్తకాలను పరిశీలించారు. ఇటీవల నదీ ప్రవాహానికి పంటు ఓ పక్క ఒరిగినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోపై ఆయన ఆరా తీశారు. ఇటువంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకూడదన్నారు. నిర్దేశించిన సంఖ్యలోనే ప్రయాణికులను, వాహనాలను ఎక్కించాలన్నారు. ఇక నుంచి తరచూ తనిఖీ చేస్తామని, ఏమైనా లోపాలుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దేశ భవిష్యత్తు నిర్మాణానికి ఉపాధ్యాయులే పునాదులని, వారు నిర్మించే తరం బలంగా ఉంటేనే దేశం బలంగా నిలుస్తుందని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం దేశ భవిష్యత్తు నిర్మాణానికి ఉపాధ్యాయులే పునాదులని, వారు నిర్మించే తరం బలంగా ఉంటేనే దేశం బలంగా నిలుస్తుందని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు. కీసర మండల కేంద్రంలోని మాజీ ఎంపీడీవో హాలులో ఎంఈఓ జమదగ్ని అధ్యక్షతన సోమవారం జరిగిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనదని పేర్కొన్నారు. భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, అలాంటి భవిష్యత్తుకు పునాదులు వేసేవారు గురువులేనని తెలిపారు. అందుకే సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సుప్రజ (జెడ్‌పీహెచ్ఎస్ నాగారం), విద్యాసాగర్ (జెడ్‌పీహెచ్ఎస్ రాంపల్లి), జగన్ మోహన్ (ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం తిమ్మాయిపల్లి), జ్యోత్స్న (ఎంపీపీ స్కూల్ అంకిరెడ్డిపల్లి) లను ఘనంగా సన్మానించారు. అలాగే, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను కూడా అభినందించారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవాలాల్ తండా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గం చూపేందుకు జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి ఎస్టీ జాతీయ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ హాజరయ్యారు.







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఉన్నతమైన పదవులలోనికి ఎంతో మంది అధికారులు వస్తారు, వెళతారు కాని పేద ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న అధికారులు వస్తేనే నిరుపేదలకు మంచి జరుగుతుందని అలాంటి వారే మన జిల్లా కలెక్టర్ మను చౌదరి అని ఎస్టీ జాతీయ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం శామీర్ పేట్ మండలంలోని దేవరయంజాల్ లోని సేవాలాల్ తండా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గం చూపేందుకు జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి ఎస్టీ జాతీయ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు మాట్లాడుతూ అధికారులు ఎందరో వస్తారు వెళతారు పేద ప్రజలకు మంచి చేసే అధికారులు చాలా కొంత మంది ఉంటారని అందులో ఒకరు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. ప్రజలకు చేయగలిగినంత సేవ చేసినప్పుడే వారు అధికారులను చిరకాలం గుర్తు చేసుకుంటారన్నారు. దేవాదాయ భూములలో ఎన్నో ఎళ్లుగా గుడిసెలు వేసుకొని ఎన్నో సమస్యలను ఎదుర్కొంటు ఇక్కడే ఉంటున్న నిరుపేదలకు పట్టా భూములను అందించేందుకు అవసరమైన చర్యలతో పాటు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టరును కోరారు. ఎన్నో ఏళ్లు సేవాలాల్ తండా వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. వారికి ప్రధానమైన సమస్యలైన కరెంట్, త్రాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యలను తండాలో తిరిగి తెలుసుకున్నారు. ఒకే మీటరు పై దాదాపు తండా కుటుంబాలు కరెంట్ వాడుకోవడం ద్వారా నెలకు దాదాపు 3.5 లక్షల కరెంట్ బిల్లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంతేకాకుండా త్రాగునీరు, రోడ్డు, స్మశానవాటిక, అంగన్ వాడీ స్కూల్, కమ్యూనిటి హాల్ వంటి మౌళిక వసతులు కల్పించాలని కమీషన్ సభ్యులు కలెక్టరును కోరారు. వీరి కనీస అవసరాలు తీరుస్తే వారి పిల్లల భవిష్యత్తు బాగుంటుందని, పిల్లలను తప్పకుండా చదివించాలని తండా వాసులకు సభ్యులు సూచించారు. ఈ క్రమంలో తమ వంతు కృషి ఎప్పుడు అందిస్తామని సభ్యులు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ మీ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించామని, మానవతా ధృక్పథంతో మీ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని, అందులో ముఖ్యమైన సింగిల్ మీటర్ కరెంట్ సమస్యను అతి త్వరగా పరిష్కరించేందుకు విద్యుత్తు శాఖ వారికి ఆదేశిస్తామని అన్నారు. నా స్థాయిలో చేయగలిగే సమస్యలైన డ్రైనేజీ, వీధి దీపాలు, త్రాగు నీటి సమస్యలను సంబంధిత శాఖలతో చర్చించి త్వరగా పరిష్కరిస్తానని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల సమన్వయంతో పట్టా భూములకు సంబంధించి దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ అనిత, కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ ఎంఆర్ఒ యాదగిరిరెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి పద్మజా, తూంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి, విద్యుత్తు శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ ఐటిడిఎ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే








**నివాస్ న్యూస్ పాల్వంచ**

పురస్కరించుకొని పాల్వంచ ఐటిడిఎ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ మధుకర్ మాట్లాడుతూ... భారత మహా ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను గౌరవిస్తూ ఇంజనీర్స్ డే జరపడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గిరిజనాభివృద్ధి ధ్యేయంతో ఆశ్రమ పాఠశాలల్లో కొత్త భవనాలు, బి.టి.రోడ్లు,ఆధునిక మార్పులతో నాణ్యతను పెంచి దీర్ఘకాలం ఉండేలా చూడాలని,మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను ఆదర్శంగా తీసుకొని సమిష్టి కృషితో గిరిజన అభివృద్ధికి తగు నూతన పద్ధతులు అనుసరించాలని కొత్తగా వచ్చిన అసిస్టెంట్ ఇంజనీర్లకు ఏఈలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ ఈ ఈ శ్రీకాంత్,యోగేష్,యశ్వంత్, వెంకటేశ్వర్లు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సుంకాలతో కష్టాల్లో పడిన ఏపీలోని 2.5 లక్షల ఆక్వా రైతు కుటుంబాలు, 30 లక్షల మంది ఆక్వా అనుబంధ రంగాల వారిని ఆదుకునేందుకు కేంద్ర




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

స్థాయిలో కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని కోరుతూ, కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్, వాణిజ్య–పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లకు సీఎం చంద్రబాబు గారు లేఖలు రాశారు.

## హైదరాబాద్ వ్యాప్తంగా భారీ వర్షం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

లోతట్టు ప్రాంతాలు జలమయం మియాపూర్, కూకట్‌పల్లిలో వర్షం బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ.. అమీర్‌పేట్, పంజాగుట్టలో వర్ష జలమయమైన ప్రధాన రహదారులు కుషాయిగూడ, కాప్రా, ఏఎస్‌రావు నగర్, చర్లపల్లి.. ముషీరాబాద్, చిక్కడపల్లి, నారాయణగూడలో వర్షం లాలాపేట్, తార్నాక, నల్లకుంట.. అంబర్‌పేట, కాచిగూడలో వర్షం ఉప్పల్, టోలీచౌకి, శేరిలింగంపల్లిలో వర్షం హైటెక్ సిటీలో భారీగా ట్రాఫిక్‌జామ్.

## ఏపీ మెగా డి ఎస్ సి-2025 ఫైనల్ లిస్ట్ విడుదల




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

మెగా డి ఎస్ సి-2025 తుది ఎంపిక జాబితా విడుదల 16,347 టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి జిల్లా విద్యాధికారి, కలెక్టరేట్లలో డి ఎస్ సి తుదిజాబితా మెగా డి ఎస్ సి అధికారిక వెబ్‌సైట్‌లో డి ఎస్ సి తుది ఎంపిక జాబితా ఏపీ మెగా డి.ఎస్.సి-2025లో ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు: లోకేష్ apdsc.apcfss.in వెబ్‌సైట్‌లో డిఎస్ సి ఎంపికల జాబితా లభ్యం: మంత్రి లోకేష్

## దేవుడి దగ్గర చిల్లర రాజకీయాలొద్దుమంత్రి సీతక్క



**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

మేడారం సమ్మక్క – సారలమ్మ కీర్తిని విశ్వవ్యాప్తం చేసేందుకు సీఎం.రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. కానీ, కొందరు సొంత ప్రయోజనాల కోసం చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఇటీవల విడుదల చేసిన మేడారం మాస్టర్ ప్లాన్ డి.ఆర్.పి అంతిమం కాదని, నమూనా మాత్రమే అన్నారు. పూజారుల అభిప్రాయాలు తీసుకున్నామని, ఆదివాసి సాంప్రదాయాలు, ఆచారాలకు విఘాతం కలగకుండా ప్రణాళికలు రూపొందించామన్నారు.

## ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రమే నిర్వహిస్తోందికేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

సికింద్రాబాద్ హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రం నిర్వహిస్తోందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు ప్రజలు పోరాడారని గుర్తు చేశారు. రజాకార్ల హింసాకాండపై ప్రజలు తిరుగుబాటు చేశారు.. అప్పటి ప్రజల ఇబ్బందులు, పోరాటాలు తెలిపేలా ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర బీజేపీ నేతలు

కేంద్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఈనెల 17న ఉత్సవాలను అధికారికంగా నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో పాటు పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్రకు చెందిన మంత్రులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాట్లను రాష్ట్ర బీజేపీ నేతలు పరిశీలించారు.

## వీధి కుక్కల భయంతో ఇంటి పైకప్పు ఎక్కిన ఎద్దు



**ఆదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

అదిలాబాద్ జిల్లాలో ఓ విచిత్ర సంఘటన చోటుచేసుకుంది, వీధి కుక్కల భారీ నుంచి ప్రాణాలు కాపాడుకునేం దుకు ఓ ఎద్దు ఏకంగా ఓ ఇంటి పైకప్పు పైకి ఎక్కింది. మనుషులు ప్రాణాలు కాపాడుకోవడానికి ఎంతటి సాహసానికి అయినా వెనకాడం. ఈ విషయంలో మనుషులే కాదు జంతువు లు కూడా దీనికి అతీతం కాదు అని నిరూపించింది... ఆదిలాబాద్ జిల్లాలో ఈరోజు ఉదయం జరిగిన ఈ సంఘటన స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. భోరజ్ మండలం నిరాల గ్రామానికి చెందిన రైతు షేక్ గఫూర్ తన ఎద్దును ఇంటి బయట కట్టాడు. అదే సమయంలో కొన్ని వీధి కుక్కలు గుంపు గా వచ్చి ఆ ఎద్దుపై దాడికి ప్రయత్నించాయి. దీంతో భయపడిన ఎద్దు, ప్రాణ భయంతో కట్టు తాళ్లను తెంచుకుని పరుగులు పెట్టింది, అలా పరుగెడుతూ... పక్కనే ఉన్న రాళ్ల కుప్పపైకి ఎక్కి, అక్కడి నుంచి నేరుగా ఓ ఇంటి పైకప్పు మీదకు చేరి తన ప్రాణాలు కాపాడుకుంది. ఇంటిపై ఎద్దును చూసిన గ్రామస్థులు ఒక్కసారిగా నివ్వెరపోయారు. తాళ్ళ సహాయంతో చాలా సేపు శ్రమించి ఎద్దును కిందకు దించారు. పై కప్పు మీదకు ఎక్కడంతో ఇంటికి స్వల్ప నష్టం వాటిల్లింది. ఈ ఘట నను చూసిన స్థానికులు తమ ఫోన్లలో వీడియోలు ఫోటోలు తీయగా... ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## శభాష్ భద్రాచలం పోలీస్






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

ఎటువంటి ఒత్తిడిలకు లొంగకుండా..ఆశ చూపించే తాయిలాలకు లొంగకుండా..నిబద్ధతతో..పీడిత వర్గాలకు బాసటగా..లా అండ్ ఆర్డర్ ప్రకారం నడుచుకుంటూ ..అవతలి వ్యక్తులు ఎంత వారైనా సరే లెక్కచేయకుండా..రాజకీయ ఒత్తిళ్లకు కూడా తలొగ్గకుండా..బాధితురాలు చేసిన ఒకే ఒక ఫోన్ కాల్ తో నిందితుని అదుపులోకి తీసుకుని ఆ కామాంధుకుడు పై లైంగిక వేధింపుల కేసు నమోదు చేసిన భద్రాచలం పోలీసులను అభినందించక తప్పదు...సిఐ నాగరాజు గారు చార్జి తీసుకున్న తర్వాత అనేక మార్పులు భద్రాచలంలో చోటుచేసుకున్నాయి.. అనడానికి ఈ కేసే నిదర్శనం..

## ట్రైన్ నెం.12591 గోరఖ్‌పూర్- యశ్వంత్పూర్ సూపర్ ఫాస్ట్ రైలుకు సిర్పూర్ కాగజ్నగర్ రైల్వే స్టేషన్లో జెండా ఊపి హాల్టింగ్ను ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు




సిర్పూర్ కాగజ్నగర్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15 కాగజ్ సిర్పూర్కాగజ్ నగర్ రైల్వే స్టేషన్లో ఈరోజు ట్రైన్ నెం.12591 గోరఖపూర్– యశ్వంత్పూర్ సూపర్ ఫాస్ట్ రైలుకు నూతనంగా హాల్టింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు హాల్ట్ అయిన రైలుకు జెండా ఊపి సిగ్నల్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం సంఘమిత్ర ఎక్స్ప్రెస్ ను, ఈ రోజు ఆదివారం యశ్వంత్పూర్ ఎక్స్ప్రెస్, మంగళవారం పాటలీపుత్ర ఎక్స్ ప్రెస్ మరియు గురువారం వందేభారత్ ఎక్స్ప్రెస్ లకు కాగజ్ నగర్ లో హాల్టింగ్ ఇవ్వనున్నామని తెలిపారు. దసరా మరియు దీపావళి ముందు ఈ రైళ్ల హాల్టింగులతో సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు ప్రభాకర్ గౌడ్, భాజపా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, మాజీ కౌన్సిలర్ సింధం శ్రీనివాస్, అరుణ్ లోయ, చిలువేరు ప్రవీణ్, పవన్ బల్దేవ, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ తిరుపతి, మంజుల, పుష్పలత, చేరాల శ్రీనివాస్, దూగుంట రాజన్న, రమేష్, పెద్ది హరీష్, సంజీవ్, చందు, అశోక్ ఆర్య, విలాస్, సౌరబ్, సంతోష్, సాయి, అనిల్, అతిక్, పురుషోత్తం, అధర్వ తదితరులు పాల్గొన్నారు.

## షాపుల ముందు కొత్త బోర్డులు పెట్టాల్సిందే.. జీఎస్టీ తగ్గింపుపై కేంద్రం కీలక ఆదేశాలు

**350కి పైగా వస్తువులపై భారీగా తగ్గిన జీఎస్టీ**
**ప్రతి దుకాణంలో కొత్త పన్ను రేట్ల బోర్డు తప్పనిసరి**
**ఈ నెల 22 నుంచి అమల్లోకి రానున్న కొత్త ధరలు**
**నాలుగు నుంచి రెండుకు తగ్గిన పన్ను శ్లాబులు**
**నిబంధనలు పక్కాగా అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశం**

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**




వినియోగదారులకు భారీ ఊరట కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 350కి పైగా వస్తువులపై జీఎస్టీని గణనీయంగా తగ్గించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ తగ్గింపు ప్రయోజనాలు ప్రజలకు పూర్తిగా చేరేలా చూడటానికి, ఇకపై ప్రతి దుకాణంలోనూ కొత్త పన్ను రేట్ల వివరాలతో కూడిన బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆమె స్పష్టం చేశారు. నిన్న చెన్నైలో జరిగిన 'వికసిత్ భారత్ దిశగా పన్నుల సంస్కరణలు' అనే సదస్సులో నిర్మలా సీతారామన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా తగ్గిన జీఎస్టీ రేట్లు ఈ నెల 22వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారని, దీనివల్ల అనేక వస్తువుల ధరలు దిగివస్తాయని అన్నారు. గతంలో ఉన్న నాలుగు (5%, 12%, 18%, 28%) పన్ను శ్లాబులను ఇప్పుడు రెండు కేటగిరీలకు (5%, 18%) సరళీకరించినట్లు ఆమె వివరించారు. ఈ సంస్కరణ ద్వారా దేశంలోని 140 కోట్ల మంది ప్రజలపై పన్ను భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ తగ్గింపును క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని, దీనిపై ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేశామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హౌస్ అరెస్ట్?

**హన్మకొండ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**



వరంగల్ లో బిఆర్ఎస్ నేతల పై అక్రమ అరెస్టులు నిర్బంధాలు కొనసాగుతు న్నట్లు తెలుస్తుంది, బిఆర్ ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను సోమవారం ఉదయం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మగాడివైతే ఎమ్మెల్యే పదవికి రాజీనా మా చేయాలని కడియం శ్రీహరి పై ఆదివారం మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యలు స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గంలో సెగలు పుట్టిస్తున్నా యి. మరోవైపు బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పరస్పరం మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ రఘునాథపల్లి మండలంలో పర్యటనకు సిద్ధమైన తాటికొండ రాజయ్యను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. తీవ్ర ఉద్రిక్తతల వేళ అక్కడి వెళ్లడం మంచిది కాదని వారు సూచించారు. వారించినా.. వినకపోడంతో పోలీసులు రాజయ్యను గృహ నిర్బంధం చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ఆందోళనకు దిగగా టెన్షన్ వాతావరణం నెలకొంది. కాగా, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. కడియం శ్రీహరికి సిగ్గు శరం ఉంటే.. వరంగల్ గడ్డ పౌరుషం ఉంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీలో ఉన్నావో చెప్పు కోడానికి కూడా కడియంకు సిగ్గు లేదని.. కాంగ్రెస్ కార్య కర్తలు కూడా రాజీనామా చేయమని అని తిడుతున్న పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కూతురు కోసం పార్టీ మారి ఏకంగా రూ.200 కోట్లకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అమ్ముడు పోయాడని ఆరోపించారు. సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కడియం శ్రీహరిపై స్పీకర్ వెంటనే అనర్హత వేటు చేయాలని రాజయ్య డిమాండ్ చేశారు.

## తెలంగాణ ప్రభుత్వంతో విద్యా సంస్థల చర్చలు సఫలం



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15 ఈ వారంలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.600 కోట్లు ఇవ్వడానికి ఒప్పుకున్న ప్రభుత్వం బంద్ విరమించుకున్న ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు మిగిలిన రూ.600 కోట్లు దీపావళికి ఇస్తామని అంగీకరించిన మంత్రులు.

## ప్రజలతో ప్రయాణం అభివృద్ధి వైపు అడుగులు ఇదే వారి లక్ష్యం



**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

సోమవారంరోజు స్వగ్రామం అయిన ములుగు మండల మదనపల్లి గ్రామంలో పర్యటించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అనంతరం ప్రజల సమస్యలను మరియు గ్రామ అభివృద్ధి పనుల పై చర్చించారు.గ్రామంలో ఏ సమస్య ఉన్న నేరుగా వారికి సంప్రదించమని మీకు నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు

## అలయ్ బలయ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

అక్టోబర్ 3న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జరిగే "అలయ్ – బలయ్" కార్యక్రమానికి హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

## జూబ్లీహిల్స్ గెలుపే లక్ష్యంగా పని చేయండిసీఎం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సంక్షేమ, అభివృద్ధి పనులను విస్తృతంగా ప్రచారం చేయాలని, పోలింగ్ బూత్ల వారీగా ప్రణాళికలు సిద్ధంచేసుకోవాలని సూచించారు. అభ్యర్థి ఎంపిక ఏఐసీసీ చూసుకుంటుందని, పార్టీ విజయంకోసంకృషిచేయాలని అన్నారు.

## ప్రతి మంగళవారం ఇండస్ట్రీ డే ..




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

రూ. 10లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపిన ఏపీ ప్రభుత్వం.. జిల్లాలో పెట్టుబడి పెట్టే ప్రతి పారిశ్రామికవేత్తతోనూ స్వయంగా మాట్లాడండి.. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణం పరిష్కరించండి..జీఎస్డీపీలో పారిశ్రామిక రంగానిది 44 శాతం వాటా.. కలెక్టర్లకు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ సూచన.

## హైదరాబాద్‌లో భారీ వర్షాలు. ముగ్గురు యువకులు గల్లంతు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

ఆసిఫ్‌నగర్ – హబీబ్‌నగర్ మాంగారిబస్తీకి చెందిన మామాఅల్లుళ్లు అర్జున్(26), రాము(25) వరదల్లో గల్లంతు ముషీరాబాద్–వినోదానగర్‌లో నాలాలో పడి కొట్టుకుపోయిన యువకుడు సన్నీ షేక్‌పేట, మణికొండ, నార్సింగి, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, రాయదుర్గం, టోలిచౌకి, మెహదీపట్నం, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, శేరిలింగంపల్లి, నాంపల్లి, అబిడ్స్,గోషామహల్ ప్రాంతాలను కుదిపేసిన భారీ వర్షం

## పాయకరావుపేటలో యూరియా కష్టాలు

**హోంమంత్రి అనిత నియోజకవర్గం ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు పి ఏ సి ఎస్ వద్ద యూరియా కోసం రైతులు పడిగాపులు**



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

యూరియా ఇవ్వాలంటూ వ్యవసాయ శాఖ అధికారులతో రైతులు వాగ్వాదం నాట్లు వేసి నెలరోజులు గడుస్తున్నా.. యూరియా సక్రమంగా పంపిణీ చేయలేదంటూ రైతుల ఆగ్రహం సాగుకు సరిపడా యూరియా అందించాలంటూ వ్యవసాయ శాఖ అధికారిని డిమాండ్ చేసిన రైతాంగం

## యూరియా కోసం క్యూ లైన్లో వేచి చూస్తున్న మాజీ మంత్రి



మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ నియోజకవర్గం, కురవి మండలంలోని గుండ్రాతిమడుగు రైతు వేదిక వద్ద యూరియా బస్తాల కోసం క్యూలో నిల్చొని వేచి చూస్తున్న మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్. తన సొంత గ్రామం పెద్దతాండ గ్రామంలో తనకున్న 5:30 ఐదున్నర ఎకరాల భూమిలో వరి సాగుచేయటంతో, యూరియా కోసం, పట్టాపాస్ బుక్ తో వేసి చూస్తున్న మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్

## విజయవాడలో రెచ్చిపోతున్న హిజ్రాలు



**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్15**

కొంతమంది హిజ్రాల ఆగడాలకు హద్దు లేకుండా పోతుంది. జుగుస్సకరంగా ప్రవర్తిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. శుభ, ఆశుభ కార్యం ఏదైనా సరే దందా మొదలుపెడతారు. గృహప్రవేశాలు పెళ్లిళ్లు పుట్టినరోజు వేడుకలకు ఇలా కార్యక్రమం ఏదైనా సరే ఇండ్ల వద్దకు ఇట్టే వాలిపోతుంటారు. వేలకు వేలు డిమాండ్ చేసి ఇంటి యజమానులను ఇబ్బందు లకు గురి చేస్తున్నారు. వారి ఆగడాలను తట్టుకో లేక సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బదులు పడుతున్నారు. ఈ సందర్భంగా హిజ్రాల దాడులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నగరంలో పలువురు ఆందోళనకు దిగారు. ఈ నెల 13వ తేదీన హిజ్రాల వేధింపులను తట్టుకోలేక సత్య కుమారి అనే మహిళ కూడా ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందింది. పోస్టుమార్టం అనంతరం సోమవారం నాడు కుటుంబ సభ్యులకు మృత దేహాన్ని అప్పగించారు. దీంతో గిరిపురం సెంటర్ దగ్గర మృతదేహంతో మృతురాలి బంధువులు ఆందోళన చేపట్టారు. విజయవాడలో హిజ్రాలపై కఠిన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేస్తూ నడి రోడ్డుపై బైఠాయించారు. ఇక, సమాచారం తెలుసు కున్న మాచవరం పోలీసు లు, అక్కడికి చేరుకొని మృతురాలి బంధువులతో చర్చలు జరిపారు. ఆందోళన చేయకండి..

## తెలంగాణలో వాహనాల వెల్లువ.రోడ్లపైకి 1.77 కోట్ల బండ్లు!

**కేవలం 5 నెలల వ్యవధిలోనే 4 లక్షల కొత్త వాహనాల కొనుగోలు**

**రాష్ట్రంలోని ప్రతి మూడు వాహనాల్లో రెండు ద్విచక్ర వాహనాలే**

**రవాణా శాఖకు రికార్డు స్థాయిలో రూ.7 వేల కోట్లకు చేరిన ఆదాయం**

**కాలుష్య నియంత్రణకు విద్యుత్ వాహనాలకు పన్ను, ఫీజుల మినహాయింపు**

**ప్రతి నెలా సగటున 77,500 కొత్త వాహనాలు రోడ్డెక్కుతున్న వైనం**




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15 తెలంగాణ రాష్ట్రంలో వాహనాల సంఖ్య ఊహించని రీతిలో పెరిగిపోతోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల వాహనాలు కలిపి ఏకంగా 1.77 కోట్లు దాటాయి. అత్యంత వేగంగా జరుగుతున్న ఈ వృద్ధికి నిదర్శనంగా కేవలం గత ఐదు నెలల కాలంలోనే ప్రజలు 4 లక్షల కొత్త వాహనాలను కొనుగోలు చేయడం గమనార్హం. సుప్రీంకోర్టు నియమించిన రోడ్డు భద్రతా కమిటీకి రాష్ట్ర రవాణా శాఖ తాజాగా ఈ వివరాలను సమర్పించింది.

రాష్ట్ర రవాణా శాఖ గణాంకాల ప్రకారం, ఈ ఏడాది మార్చి 31 నాటికి 1.73 కోట్లుగా ఉన్న వాహనాల సంఖ్య, ఆగస్టు 31 నాటికి 1.77 కోట్లకు చేరింది. 2014లో రాష్ట్రంలో కేవలం 71.52 లక్షల వాహనాలు మాత్రమే ఉండగా, గడిచిన దశాబ్ద కాలంలో ఏకంగా 150 శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుతం ప్రతి నెలా సగటున 77,500 కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయి. రాష్ట్రంలోని మొత్తం వాహనాల్లో మూడింట రెండొంతులు మోటారు సైకిళ్లే ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో కార్లు, ట్రాక్టర్లు, గూడ్స్ వాహనాలు, ఆటోలు ఉన్నాయి. అత్యధిక వాహనాలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాల్లోనే ఉన్నాయి.

వాహనాల కొనుగోళ్లు పెరగడంతో రాష్ట్ర రవాణా శాఖ ఖజానాకు కూడా ఆదాయం భారీగా పెరిగింది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో లైఫ్‌ట్యాక్స్, క్వార్టర్లీ ట్యాక్స్‌ల రూపంలో ప్రభుత్వానికి రూ. 6,990.29 కోట్ల ఆదాయం వచ్చింది. 2014–15లో ఇది కేవలం రూ. 1,854.48 కోట్లు మాత్రమే. అంటే పదేళ్లలో ఆదాయం రూ. 5,000 కోట్లకు పైగా పెరిగింది.

పెరుగుతున్న వాహనాలతో పర్యావరణానికి కలుగుతున్న ముప్పును తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వాడకాన్ని ప్రోత్సహిస్తోంది. 2026 డిసెంబరు 31 వరకు కొనుగోలు చేసే అన్ని కొత్త ఈవీ వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజులు, పన్నుల నుంచి పూర్తి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. భవిష్యత్ తరాలను కాలుష్యం బారి నుంచి కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గతంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## బెల్టు జోరు కుటుంబాలు బేజారు

**చిన్న భిన్నం అవుతున్న పచ్చని సంసారాలు**

**పెడదారి పడుతున్న యువత**

**పేరుకే కిరాణా షాపులు**

**అడ్డగోలుగా మద్యం విక్రయాలుపట్టించుకొని ఎక్సైజ్ అధికారులు**

**ప్రతి గ్రామంలో గల్లికో పుట్టగొడుగుల బెల్టు దుకాణాలు**

**బెల్టు షాపులు మద్యం రక్కసి రెక్కలు విప్పింది**

**పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

**అంతా మా ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తున్న బెల్టు షాపు యాజమానులు**

**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం లో మండల లోని వివిధ గ్రామాల్లో రాత్రింబవళ్ళు పొద్దున్న కొడుకుయక ముందే ఆటోలలో మందు బెల్ట్ షాపులకు సరఫరా అవుతుంది యథెచ్చగా మద్యం వ్యాపారం కొనసాగుతుంది. బెల్టు దుకాణాల్లో జరుగుతున్న ఈ అక్రమ వ్యాపారానికి సంబంధించిన అధికారులు అండదండలతో అడ్డు అదుపు లేకుండా ఈ మద్యం వ్యాపారం దందా మండలంలో మూడు పూలు ఆరు కాయలుగా విరజిల్లుతుంది. దీన్ని ఆసరాగా చేసుకున్న మద్యం వ్యాపారులు ఈ దందను పూర్తిగా తమ అధీనంలోకి తీసుకొని కొనసాగిస్తున్నారు. రాయికోడ్ మండలంలో వివిధ గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్నది. ప్రతి గ్రామం పల్లెలలో కిరాణా దుకాణాల కంటే ఎక్కువ మద్యం దుకాణాలే దర్శనమిస్తున్నాయి. మద్యానికి బానిసలై ఎంతోమంది పేద బతుకులు చింద్రమౌతున్నాయి. అయినా ఎక్సైజ్ పోలీసులు యంత్రానికి చీమకుట్టినట్లు కూడా లెదు వాళ్లకు నెలకు మాములు ఇస్తే చాలు. నాలుగు నెలలకు ఒకసారి తూతూ మంత్రంగా చుట్టపు చూపుగా తనిఖీలు నిర్వహిస్తూ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. బెల్టు షాపు యజమానులు ఒక బీరు ఒక కోటర్ నుండి రూ. 20 నుండి రూ. 40 రూపాయల వరకు మద్యంపై అధికంగా వసూలు చేస్తున్నారు. మద్దూరు మండలంలో బెల్టు షాపులు ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ఎనీ టైం మద్యం..**

ప్రభుత్వ అనుమతి కలిగిన మద్యం దుకాణాల నిర్వహణకు సమయపాలనలో నిబంధన ఉంది. కానీ ఎనీ టైం మద్యం దొరికేది ఒక బెల్టు షాప్ దుకాణాలోనే

**ఇబ్బంది పడుతున్న మహిళలు..**



గ్రామాలలో అక్రమంగా వెలసిన బెల్టు షాపుల దుకాణాల వల్ల మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మద్యం సేవించిన మత్తులో బెల్టు దుకాణాల వైపు వెళ్తున్న మహిళలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. ఈ బెల్టు దుకాణాల వల్ల చెడు మార్గాలు పడుతున్నట్టు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పచ్చని సంసారాల్లో బెల్టు దుకాణాలు చిచ్చు పెడుతున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బెల్టు దుకాణాలపై అధికారులు కొరడా జరిపించాలని పలువురు మహిళలు కోరుకుంటున్నారు.

**యువతపై త్రీవ ప్రభావం..**

గ్రామాలలో బెల్టు దుకాణాలు విచ్చలవిడిగా వెలుతున్నాయి. అందుబాటులో మద్యం దొరుకుతుంది. దీనివల్ల యువత మద్యానికి బానిసై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఇంకా ఎన్నో అనార్థాలు జరిగే ప్రమాదం ఉందని పలువురు మేధావులు అంటున్నారు.

## మెడికల్ విద్యార్థులకు అండగా కేటీఆర్‌ను కలిసిన మెడికల్ విద్యార్థులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

సెప్టెంబర్ 15 తెలంగాణలో కొత్త స్థానికత జీవో కారణంగా నష్టపోతున్న మెడికల్ విద్యార్థులతో కేటీఆర్ భేటీ మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలలో అర్హత సాధించినప్పటికీ, ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్థానికత జీవో కారణంగా ప్రవేశాలకు అనర్హులుగా మిగిలిపోతున్నామని తెలంగాణ విద్యార్థుల ఆవేదన దీనిపై స్పందించి, విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో భేటీ అయి, సమస్యలు అడిగి తెలుసుకున్న



కేటీఆర్‌వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడి, ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేసిన కేటీఆర్.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కవిత కొత్త వ్యూహం. బరిలో మాజీ ఎమ్మెల్యే?

**మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌కు ఉపఎన్నిక రేసులోకి కవిత.. సొంత అభ్యర్థిని నిలబెట్టే యోచన**
**జాగృతి తరపున విష్ణువర్ధన్ రెడ్డి పోటీ చేసే అవకాశం**
**విష్ణుతో కవిత భేటీ.. అరగంటకు పైగా మంతనాలు**
**దసరా వేడుకలకే ఆహ్వానించానన్న విష్ణు.. రాజకీయ భేటీ కాదని వెల్లడి**
**బతుకమ్మ పండుగనాడు కొత్త పార్టీ ప్రకటనపై ఊహాగానాలు**




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ ఎన్నికపై పూర్తిస్థాయిలో దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తన సత్తా చాటేందుకు ఈ ఉపఎన్నికను వేదికగా మలుచుకోవాలని భావిస్తున్న ఆమె, తెలంగాణ జాగృతి తరపున సొంత అభ్యర్థిని బరిలోకి దించేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి సోమవారం కవితతో భేటీ కావడం ఈ ఊహాగానాలకు మరింత బలాన్నిచ్చింది. దాదాపు అరగంటకు పైగా సాగిన ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ సహా పలు కీలక రాజకీయ అంశాలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. జాగృతి నుంచి విష్ణువర్ధన్ రెడ్డిని బరిలోకి దించే విషయం దాదాపు ఖరారైందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, ఈ భేటీ అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో జరిగే దసరా వేడుకలకు కవితను ఆహ్వానించడానికే తాను కలిశానని, దీనికి రాజకీయాలు ఆపాదించవద్దని ఆయన కోరారు. మరోవైపు, బీఆర్ఎస్ నుంచి బహిష్కరణకు గురైన తర్వాత తనకంటూ ప్రత్యేక రాజకీయ వేదికను ఏర్పాటు చేసుకునే పనిలో కవిత నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఈ ఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా ఆమె తన కొత్త పార్టీ పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయని కూడా ప్రచారం జరుగుతోంది.

ఈ నేపథ్యంలోనే తన రాజకీయ భవిష్యత్తుకు తొలి అడుగుగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ఆమె ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌కు ఉపఎన్నిక అనివార్యమైంది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండటంతో ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, అంజన్ కుమార్ యాదవ్ టికెట్ ఆశిస్తుండగా, బీఆర్ఎస్ నుంచి దివంగత మాగంటి గోపీనాథ్ అర్ధాంగి సునీత పోటీ చేయడం దాదాపు ఖాయమైంది. జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు సత్తా చాటాలని బీజేపీ సైతం బలమైన అభ్యర్థి కోసం వెతుకుతోంది. ఇప్పుడు కవిత కూడా తన అభ్యర్థిని నిలబెడితే జూబ్లీహిల్స్ పోరు మరింత రసవత్తరంగా మారనుంది.

# తెలంగాణ లో సినిమా రంగానికి ప్రత్యేక వెబ్ సైట్!

హైదరాబాద్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 15రాష్ట్రంలో సినిమాల తయారీ ఇక సులభతరమని,రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ,ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు అన్నారు. సినిమాల చిత్రీకరణలకు కావాల్సిన అన్ని అనుమతులు, సినిమా థియేటర్ల నిర్వహణకు పొందాల్సిన అనుమతులు, సినీ రంగాభివృద్ధికి కావాల్సిన అనుమతులు అన్నీ సింగిల్ విండో ద్వారా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ రూపొందిస్తోందని ఆయన వెల్లడించారు. సినిమా అనుమంతులపై రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్ సైట్ 'ఫిలిమ్స్ ఇన్ తెలం గాణ' పై నేడు సంబంధిత శాఖలు, ఫిలిం ఇండస్ట్రీ ప్రతినిధులతో సోమవారం ప్రత్యేక వర్క్-షాప్ నిర్వహించారు. బేగంపేట్ లోని టూరిజం ప్లాజా లో జరిగిన ఈ వర్క్ షాప్ కు రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ(ఎఫ్‌డిసి) చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డిసి మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్ ప్రియాంక, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ వల్లూరు క్రాంతి లతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాష్ట్ర చలన చిత్ర పరిశ్రమ ప్రతి నిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు మాట్లాడు తూ రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్ని రకాలుగా చేయూత నందిస్తున్నారని తెలిపారు. ఈ సదావకాశాన్ని సినీ పరిశ్రమ పూర్తి స్థాయిలో ఉ



పయోగించుకోవాలని సూచించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సినీ నిర్మాతలు కేవలం స్క్రిప్ట్ తో వస్తే వారి సినిమా నిర్మాణానికి కావాల్సిన షూటింగ్ లొకేషన్లు, వారికి వివిధ ప్రభుత్వ శాఖల నుంచి కావాల్సిన అనుమ తులు, సినీ నిర్మాణానికి సంబందించిన సాంకేతిక విభాగాలు, టెక్నీషియన్లు, హైదరాబాద్ తోపాటు... రాష్ట్రంలోని వివిధ నగరాల్లో అందుబాటులో ఉన్న హోటళ్ల సంపూర్ణ సమాచారంతో ఈ వెబ్ సైట్ రూపొందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇలాంటి సౌలభ్యం మొట్టమొదటి సారిగా తెలంగాణలో మాత్రమే రూపొందిస్తున్న ట్లు చైర్మన్ దిల్ రాజు చెప్పారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ చర్చలు సఫలం.. బంద్ విరమించుకున్న ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 15

హైదరాబాద్ ఫీజు రీయింబర్స్?మెంట్?పై ప్రభుత్వం, ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాల మధ్య జరిగిన చర్చలు సఫలం అయ్యాయి. ప్రభుత్వం నిధుల విడుదలకు ఒప్పుకోవడంతో ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు బంద్ నిర్ణయాన్ని విరమించుకున్నాయి.దీంతో 2025, సెప్టెంబర్ 16 నుంచి ప్రైవేట్ కాలేజీలు యథావిధిగా తెరుచుకోనున్నాయి. ఫీజు రీయింబర్స్?మెంట్ పెండింగ్ బకాయిలపై ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు సోమవారం (సెప్టెంబర్ 15) డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డితో భేటీ అయ్యి చర్చించారు.పెండింగ్‌లో ఉన్న రూ.12 వందల కోట్ల ఫీజు రీయింబర్స్?మెంట్ నిధులు విడుదల చేయాలని.. పెద్ద మొత్తంలో ఫీజు రీయింబర్స్?మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో కాలేజీల నిర్వహణ కష్టతరంగా మారిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. కాలేజీ యాజమాన్యాల విజ్ఞప్తి మేరకు నిధుల విడుదలకు ప్రభుత్వం అంగీకరించింది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్?మెంట్




బకాయిలను రెండు విడతల్లో విడుదల చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. వచ్చే వారం రోజుల్లో రూ.600 కోట్లు చెల్లిస్తామన్న ప్రభుత్వం.. దీపావళికి మరో రూ.600 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. ఫీజు రియింబర్స్మెంట్?పై ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు బంద్ నిర్ణయాన్ని విరమించుకున్నాయి. దీంతో సెప్టెంబర్ 16 నుంచి ప్రైవేట్ కాలేజీలు యథావిధిగా నడవనున్నాయి.

# పోలవరం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలుకు తక్షణ చర్యలు

న్యూఢిల్లీ బ్యూరో : నివాస్ న్యూస్ ప్రతినిధి పోలవరం ప్రాజెక్టుకు పునరావాసం, పరిహార (ఆర్అండ్ఆర్) ప్యాకేజీని అమలు చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. సోమవారం నాడిక్కడ పోలవరం నిర్వాసితుల సమస్యలపై జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌ను కలిసిన రాజ్యసభలో సిపిఎం పక్ష నేత జాన్ బ్రిట్టాస్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, ఎఎస్ఆర్ జిల్లా కార్యదర్శి బి కిరణ్, ఏలూరు జిల్లా కమిటీ సభ్యులు డి రమేష్‌తో కూడిన బృందం వివరణాత్మక వినతిని అందజేసింది. కాంటూర్ లెక్కల్లో తప్పులు, పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాల గురించి సిఆర్ పాటిల్‌కు సిపిఎం నేతలు వివరించగా, ఆయన స్పందిస్తూ.. త్వరలోనే నిపుణులతో కూడిన కేంద్ర బృందాన్ని పంపించి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర బృందాన్ని పంపించేందుకు చర్యలు తీసుకోవాలని జలశక్తి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ప్రదీప్, ప్రాజెక్టుల కేంద్ర ప్రభుత్వ బాధ్యులు ప్రవీణ్ కుమార్‌కు సూచించారు. అనంతరం ఎంపి జాన్ బ్రిట్టాస్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల సమస్యలు పట్టించుకోవడం లేదని, అవి తీర్చాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు.


# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్థమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉ ందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫీమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా

బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫోటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు పాటు ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా



మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.

# నివాస్ న్యూస్

## జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.